యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

ఉమ్మడి నల్గొండ జిల్లాలో శనివారం యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, కలెక్టరేట్‌తో పాటు ఆయా కార్యాలయాల ఆవరణల్లో, చౌటుప్పల్ మండలం పీపల్‌పహాడ్‌లో యోగాసనాల వేయించారు. యోగాతో కలిగే ప్రయోజనాలను వివరించారు. ప్రతిరోజూ యోగా చేయాలని సూచించారు. చౌటుప్పల్ మండలం పీపల్‌పహాడ్ గ్రామంలో వృద్ధులు యోగాసనాలు వేశారు.

కట్టంగూర్ పీహెచ్‌సీలో యోగా చేస్తున్న దృశ్యం

శాలిగౌరారం: మోడల్‌స్కూల్‌లో యోగా చేస్తున్న ఎంపీడీవో

కోర్టు ఆవరణలో యోగాసనాలు వేస్తున్న జడ్జి తదితరులు

యాద్గార్‌పల్లిలో యోగా చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

కొండమల్లేపల్లిలో యోగా దినోత్సవం

ఎంజీయూలో యోగ చేస్తున్న వీసీ, రిజిస్ట్రార్ తదితరులు

హాలియా న్యూకిడ్స్ పాఠశాలలో యోగా దినోత్సవం

ఎస్ఎస్‌వై భవనంలో యోగా చేస్తున్న సాధకులు

పీపల్‌పహాడ్‌లో యోగాసనాలు వేస్తున్న వృద్ధులు

నల్లగొండ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో యోగ దినోత్సవం

విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

నార్కట్‌పల్లి, జూన్ 21 : మండలంలోని మాదపడవల్లి పాఠశాలలో దాత పాశం గోపాల్ రెడ్డి, హేమలత సహకారంతో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, షూ, టై, బెల్ట్‌లు శనివారం పంపిణీ చేశారు. ఎంఈవో కూకుట్ల నర్సింహ, మాజీ సర్పంచ్ సామ నరేందర్‌రెడ్డి, ఎడమ మంగ, రూపని వెంకన్న, జాల అరుణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఆంగ్లంలో పట్టు సాధించాలి

త్రిపురారం, జూన్ 21 : ఆంగ్ల విద్యపై విద్యార్థులు పట్టు సాధించాలని ఎంఈవో రవి అన్నారు. శనివారం మండలంలోని పెద్దదేవులపల్లి ఉన్నత పాఠశాలలో ఎస్ సేవా ఫౌండేషన్ సభ్యులు విద్యార్థులకు డిక్షనరీలు, పెన్నులు, స్టేషనరీ అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు దాతల సహాయం మరువలేనిదన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఇన్‌చార్జి హెచ్‌ఎం రామారావు, లక్ష్మయ్య, మధుసూదన్, దయాకర్, మల్లారెడ్డి, బిస్మిల్లా పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింట్ గుడిపాటి సునీత భర్త రవి ప్రసాద్ వయస్సు 43 సం., వృత్తి గృహిణి, నివాసం గణేష్ నగర్ కాలనీ, హాలియా గ్రామం, అనుముల మండలం, నల్లగొండ జిల్లా గారు ఇచ్చు ప్రకటన ఏమనగా విక్రయ దస్తావేజు నం.2042/2008, SRO-Nidamanoor ద్వారా ఇంటిని కొనుగోలు చేసినాను. దాని యొక్క ఒరిజినల్ లింక్ విక్రయ దస్తావేజు నం.2704/1989 & 1251/1994, SRO-Nidamanoor గలవి మా ఇంటి హాలియా నుండి హైదరాబాద్‌కి వెలుచుండగా మార్గమధ్యలో పోయినవి కావున ఇట్టి విషయము హాలియా పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు ఇచ్చినారు సదరు ఆస్తి యొక్క వివరములు ఇంటి నం.4-467/1 Old (New H.No.4-1109) సర్వే నం.40, విస్తీర్ణం 234.00 చదరపు గజాలు 196.56 చదరపు మీటర్లు, హాలియా గ్రామం, అనుముల మండలం, నల్లగొండ జిల్లా సదరు ఆస్తి యొక్క హద్దులు ఉత్తరం: అంబోరు మాల కొండయ్య గారి ఖాళీ స్థలం, దక్షిణం: కట్ల కృష్ణయ్య గారి ఖాళీ స్థలం, తూర్పు: 12.00 బజార్, పడమర: కుందూరు రామ్‌రెడ్డి గారి ఖాళీస్థలం, ఎవ్వరికైనను పై దస్తావేజులు దొరికినచో నా క్లైంటుకు తిరిగి ఇవ్వగలరు. ఇట్టి విషయంపై ఎవ్వరికైనను ఎటువంటి అభ్యంతరమునచో తగిన ఆధారములతో (7) వారం రోజులలో ఈ క్రింది తెలిపిన అడ్రస్‌లో సంప్రదించగలరు.

సం/- నాంపల్లి చంద్రశేఖర్
న్యాయవాది & నోటరీ
ఇంటి నం.6-2-439/1, శ్రీనగర్ కాలనీ,
నల్లగొండ-508001, తెలంగాణ,
సెల్: 9440422393

నల్లగొండ
తేది:21-06-2025

సేంద్రియ ఎరువులు వినియోగించాలి

చందంపేట(నేరెడుగొమ్ము), జూన్ 21 : భూసారం పెరిగేందుకు రైతులు సేంద్రియ ఎరువులను వాడాలని మిర్యాలగూడ ఏడీఎం రామారావు సూచించారు. నేరెడుగొమ్ము రైతు వేదికలో శనివారం కిసాన్ సంగోష్టి-పీఎం ప్రధామ్ కార్యక్రమంలో సేంద్రియ ఎరువుల తయారీ, వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. మాజీ జెడ్పీటీసీ బాలునాయక్, మాజీ ఎంపీటీసీలు గిరి యాదయ్య, గడ్డం వెంకటయ్య, ఏవో యాదయ్య, టెక్నికల్ ఏవో హేమత, యాదగిరి, వెంకటేశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

సైదులు కుటుంబానికి ఆర్థిక సాయం

శాలిగౌరారం, జూన్ 21 : మండలంలోని ఆకారం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ బడేటి సైదులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆ గ్రామ సూర్య ఆటో యూనియన్ ఆధ్వర్యంలో రూ.10 వేలు పోగు చేసి శనివారం మృతుడి కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు బొడ్డు విజయ్, బాబ్జీ, దగ్గపాటి పాపయ్య, గద్దల రాములు, దార అశోక్, సైదులు, శ్రీకాంత్, నాగరాజు ఉన్నారు.

PUBLIC NOTICE

The public in general is hereby warned that a warrant of attachment dated 07.03.2025 has been issued by the Hon'ble VI Additional District Judge, Ranga Reddy District, Kukatpally in I.A.No.162 of 2025 in O.S.No.22 of 2025 against the property owned by Mr. Oruganti Vamshi, more fully described in the Schedule hereunder.

The said property has been attached by the court to secure the claims of my client. Therefore, the public, institutions, banks, and financial entities are hereby cautioned and warned against entering into any transaction or dealing with the scheduled property. This includes, but is not limited to, any agreement for sale, purchase, mortgage, gift, lease, license, or the creation of any third-party rights, charge, or encumbrance whatsoever.

Any person who deals with the said property despite this notice will be doing so at their own risk, cost, and consequences. Any such transaction shall be considered null and void and will not be legally binding, being subject to the orders of the court and the rights of my client.

SCHEDULE

The Agriculture Dry land as follows:

Survey No.	Extent Ac.gts.	Cents	Nature
150/A	0-25	52.5	Dry
150/AA	2-17	242.5	Dry
151/A	2-08	220.0	Dry
152/A	0-04	10.0	Dry
154/E	3-37	392.5	Dry
Total:	9-11	927.5	

Boundaries of Sy. No. 150/A, [Ac.0-25 Gts]:- North: Agriculture Land of V. Balanarasamma, South: Agriculture Land of V. Dhanalaxmi, East: Agriculture Land of V. Ramulu, West: Agriculture Land of V. Dhanalaxmi.

Boundaries of Sy. No. 151/A, [Ac.2-08 Gts]:- North: Agriculture Land of V. Balanarasamma, South: Agriculture Land of V. Dhanalaxmi, East: Agriculture Land of V. Balanarsamma, West: Agriculture Land of V. Dhanalaxmi.

Boundaries of Sy. No. 152/A, [Ac.0-04 Gts]:- North: Agriculture Land of V. Ramulu, South: Agriculture Land of V. Dhanalaxmi, East: Agriculture Land of V. Balanarasamma, West: Agriculture Land of V. Dhanalaxmi.

Boundaries of Sy. No. 154/E, [Ac.3-3.7 Gts]:- North: Agriculture Land of Yarramada Ramesh, South: Kunta Katta, East: Donka, West: Agriculture Land of V. Dhanalaxmi.

All the above land parcels are situated at Nalgonda Revenue village, Mandal and District Nalgonda, and within the local limits of city Municipality, Nalgonda, Mandal Parishad and Zilla Parishad Nalgonda, and within the Registration District and Sub-District Nalgonda.

Shabbeer Ahmed, Advocate.
IndusLaw, 306,Ashoka Capitol, Road no.2, Banjara Hills,
Hyderabad 500084, **Mob: 8374711312**

గుజరాతి మార్వాడీ వ్యాపారులను బహిష్కరించాలి

నార్కట్‌పల్లి, జూన్ 21 : వ్యాపారాల్లో తెలంగాణ యువతను ఆర్థికంగా బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం తక్షణమే గ్రామాలు, పట్టణాల్లో వెలుస్తున్న గుజరాతి మార్వాడీ వ్యాపారాలను బహిష్కరించాలని తెలంగాణ దళిత విద్యార్థి సమాఖ్య యువజన విభాగం వ్యవస్థాపక అధ్యక్షుడు ఆదిమల్ల అమరేందర్ డిమాండ్ చేశారు. దేశ ఆర్థిక వ్యవస్థను తమ గుప్పెట్లో పెట్టుకున్న ఉత్తరాది గుజరాతి మార్వాడీ వ్యాపారుల ఆధిపత్యం తెలంగాణలోకి రానియొద్దని హెచ్చరించారు. తెలంగాణలో వారు వ్యాపారాలు చేస్తే స్థానిక వ్యాపారులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆయన చెప్పారు.

మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయండి: కలెక్టర్

నకిరేకల్‌లో స్థల పరిశీలన చేస్తున్న కలెక్టర్

నకిరేకల్, జూన్ 21 : నకిరేకల్‌లో ఆదివారం నిర్వహించనున్న రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. నకిరేకల్ పట్టణంలోని మినీస్టేడియంలో శనివారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం ఉదయం 3,500 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, ఆర్డీవో అశోక్‌రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్‌కుమార్, తహసీల్దార్ జమీరొద్దీన్, కమిషనర్ అబ్దుల్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ

బంకాపురంలో ఉత్తర్వులు అందజేస్తున్న సత్యం

నిడమనూరు, జూన్ 21 : మండలంలోని బంకాపురం, వెనిగండ్ల, వెంగన్న గూడెం, గుంటు గూడెం, ముప్పారం, సోమోరి గూడెం గ్రామాల్లో శనివారం ఎంపీడీఓ గుర్రం వెంకటేశంతో కలిసి నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ముంగి శివమారయ్య, కొండా శ్రీనివాస్‌రెడ్డి, నర్సింగ్ విజయ్ కుమార్, ఉన్నం సత్యనారాయణ, ఉన్నం పెద్ద వెంకటేశ్వర్లు, కొప్పోలు నందిని, పీఏసీఎస్ డైరెక్టర్ పోలె రవి, గుండా లింగయ్య, చరక శ్రీను, మాజీ ఉప సర్పంచ్ నాగరాజు, కొండారు చంద్రశేఖర్ తదితరులున్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు: ఎమ్మెల్యే

శాలిగౌరారంలో ఇండ్ల మంజూరు పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే సామేల్

శాలిగౌరారం, జూన్ 21: అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సీఎమ్మార్ ఫంక్షన్ హాల్ లో మండలంలోని పలు గ్రామాల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మం జూరు పత్రాలను అందజేశారు. 40 రోజుల్లో ఇంటి నిర్మాణం ప్రారంభించుకోవాలని, లేకుంటే మరొకరికి అవకాశం ఇవ్వాలని అధికారులకు సూచించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ తాళ్లూరి మురళి, ఎంపీడీవో జ్యోతిలక్ష్మి, తహసీల్దార్ యాదగిరి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, మండలాధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, నరిగె నర్సింహ ఉన్నారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

త్రిపురారం, జూన్ 21 : ప్రభుత్వ పథకాలను, వడ్డీ లేని రుణాలను వినియోగించుకుని అభివృద్ధి చెందాలని డీఆర్‌డీఏ పీడీ శేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో నిర్వహించిన మహిళా సంఘబంధాల శిక్షణలో ఆయన మాట్లాడారు. ప్రతి ఇంట్లో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నారు. మహిళల ద్వారానే కుటుంబ ఆర్థిక పరిస్థితులు మెరుగుపడ్తాయన్నారు. కార్యక్రమంలో డీపీఎం బెనర్జీ, ఏపీఎం అశోక్‌కుమార్, సీసీలు దేవ్‌సింగ్, హేమానాయక్, మహిళా సమాఖ్య అధ్యక్షుడు నాగలక్ష్మి, అలివేలు, సుమతి పాల్గొన్నారు.

నేత్రదానానికి సహకరిస్తున్న ప్రజలు

గుర్రంపోడ్, జూన్ 21 : నేత్రదానానికి ప్రజలు సహకరిస్తున్నారని లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ లయన్ కేవీ ప్రసాద్ అన్నారు. శనివారం మండలంలోని మైలాపురం గ్రామానికి చెందిన సింగం లక్ష్మయ్య నేత్రాలను కుటుంబ సభ్యులు అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు. డాక్టర్ పుల్లారావు, డాక్టర్ దామెర యాదయ్య, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సీనియర్ సభ్యుడు డాక్టర్ జయప్రకాశ్ రెడ్డి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్, కోశాధికారి డాక్టర్ కొనకంచి విజయకుమార్, డాక్టర్ ప్రనూష, డాక్టర్ నితీశ, ఏచూరి శైలజ, ఏచూరి భాస్కర్, ఎల్‌వీ కుమార్, లయన్ నిమ్మల పిచ్చయ్య, గోలి అమరేందర్ రెడ్డి, వేముల సాయికుమార్, అశోక్ ఎర్రమాద, శంకర్‌రెడ్డి, డాక్టర్ అగర్వాల్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ బచ్చలకూర జానీ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ సార్ సేవలు ఎనలేనివి : మాజీ ఎమ్మెల్యే తిప్పన

మిర్యాలగూడ, జూన్ 21 : తెలంగాణ రాష్ట్ర సాధనకు పోరుబాట చూపిన ఉద్యమ నేత ప్రొఫెసర్ జయశంకర్ సార్ సేవలు ఎనలేనివని మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి అన్నారు. శనివారం జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని రెడ్డికాలనీ బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరినూది కేసీఆర్‌కు మార్గనిర్దేశం చేసిన గొప్ప వ్యక్తి జయశంకర్ సార్ అని అన్నారు. యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, అన్నభీమోజు నాగార్జునచారి, ఎండీ ఇలియాస్‌ఖాన్, ఎండీ మాజీద్, పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, ఐల వెంకన్న, సాధినేని శ్రీనివాస్‌రావు, గుడిసె దుర్గాప్రసాద్, నల్లగంతుల నాగభూషణం, ఎండీ షోయబ్‌ఖాన్, జక్క నాగేశ్వర్‌రావు, గంటా శ్రవణ్‌రెడ్డి, పందిరి వేణు, భిక్షం పాల్గొన్నారు.

జయశంకర్‌సార్ చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే తిప్పన తదితరుల నివాళి

మిర్యాలగూడలో జయశంకర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బత్తుల తదితరులు

మిర్యాలగూడ, జూన్ 21: తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన స్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ అని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం జయశంకర్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్సీ కెతావత్ శంకర్ నాయక్‌తో కలిసి వాళులర్పించారు. జయశంకర్ సార్ తెలంగాణ ఉద్యమానికి మార్గదర్శకుడన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడానికి కలిసి పని చేయాలన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE

★ సాగర్ హైవే, విజయవాడ హైవేలలో తక్కువ ధరలో అపార్ట్‌మెంట్ ప్లాట్లు, Indp. ప్లాట్లు & ఓపెన్ ప్లాట్లు HMDA/DTCP అప్రూవల్ LRS గల ప్లాట్లు కలవు. 9603444402. NT-331100

★ రూ. 999/- లకే 1 గజం భూమి. మహాగని మొక్కలతో కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్ట్ NIMZ దగ్గరలో 10 సంవత్సరాలలో లక్షల్లో రాబడి, స్పాట్ రిజి||, BT రోడ్. 8500664291. NT-Prasad

★ ఫ్యూచర్ సిటీ, 4th సిటీగా శ్రీశైలం హైవే మహేశ్వరం టౌన్, విప్రో సెజ్ దగ్గర ప్లాట్లు కలవు. నూతన వెంచర్ 100 గజాలు రూ. 10 లక్షలు, R1 జోన్. Cont: 8008091512. NT-Prasad

డాక్యుమెంట్ పోయినది

★ శ్రీరాముల లక్ష్మీనారాయణ, తండ్రి: లేట్ రామస్వామి, నివాసం: కొరటికల్ గ్రామం, ఆత్మకూర్ మండలం, యాదాద్రి-భువనగిరి జిల్లా అను నేను, మోత్కూర్ సబ్-రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిస్ట్రేషన్ జరిగిన నా ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెం. 1040/1996, తేది: 16-11-1996 ఉప్పల్ రింగ్ రోడ్ నుండి ఆత్మకూర్ గ్రామానికి బస్సులో ప్రయాణిస్తుండగా పోయినది. ఎవరికైనా దొరికితే సంప్రదించండి: 9550641860. NT-347062

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ: 9182777625, 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777630 | చౌటుప్పల్: 9182777638

చదువుతోనే అన్నిరంగాల్లో అభివృద్ధి సాధ్యం: సీడీపీవో చంద్రకళ



మాట్లాడుతున్న సీడీపీవో చంద్రకళ



మోడల్ స్కూల్‌లో అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్

త్రిపురారం, జూన్ 21: చదువుతోనే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమని సీడీపీవో చంద్రకళ అన్నారు. శనివారం మండలంలోని కంపసాగర్ కేజీబీవీ, మోడల్ స్కూల్‌లో విద్యార్థినులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఎంఈవో రవినాయక్, కేజీబీవీ ఎస్‌వో విజయలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పీ భవాని, హెల్త్ సూపర్‌వైజర్ కమలమ్మ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు మల్లేశ్వరి, విజయలక్ష్మి, ఏఎన్‌ఎం లీలావతి పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

నిడమనూరు, జూన్ 21 : చట్టాలపై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలని ఐసీడీఎస్ నిడమనూరు సెక్టార్ సూపర్‌వైజర్ షేక్ సైదాబేగం అన్నారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో మిషన్ వాత్సల్య పథకంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బూరుగు నిర్మల, అంగన్‌వాడీ టీచర్లు రాజేశ్వరి, పద్మజ, అలివేలు పాల్గొన్నారు.

కిశోర బాలికలకు అవగాహన

వేములపల్లి, జూన్ 21: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థులకు మిషన్ వాత్సల్య పథకంలో భాగంగా శనివారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పరిమి రజిని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యురాలు సుచరిత, ప్రిన్సిపాల్ సుజాత, ఉపాధ్యాయులు చంద్ర, నాగమణి, లక్ష్మి, అశ్రిత, కవిత, శాంత, శైలజ, జయమ్మ, శోభారాణి, శశికళ, రాధిక పాల్గొన్నారు.

బాలికల హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

కొండమల్లేపల్లి, జూన్ 21 : బాలికలు హక్కులపై అవగాహన కలిగి ఉండాలని ఎంఈవో నాగేశ్వరరావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గిరిజన గురుకుల పాఠశాలలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఆధ్వర్యంలో బాలికల హక్కులపై అవగాహన కల్పించారు. ఉమెన్ చైల్డ్ వెల్ఫేర్ సూపర్‌వైజర్ వరలక్ష్మి, గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శారద, ఉపాధ్యాయులు కవిత, అనిత, పద్మప్రియ, కవిత, అనూరాధ పాల్గొన్నారు.

బాలికల రక్తహీనతపై అవగాహన

నార్కట్‌పల్లి, జూన్ 21 : మండలంలోని చిన్ననారాయణపురం గ్రామ గురుకుల పాఠశాలలో అంగన్వాడీ సూపర్‌వైజర్లు బాలికలకు రక్తహీనత, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. శనివారం యోగా డే నిర్వహించారు. గురుకులం ప్రిన్సిపాల్ శకుంతలామణి, హెల్త్ సూపర్‌వైజర్లు వెంకటమ్మ, సరిత, అంజమ్మ పాల్గొన్నారు.

5 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

చండూరు, జూన్ 21 : టాటా ఏసీ వాహనంలో తరలిస్తున్న 5 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని చండూరు మండలం కొండపురం వద్ద శనివారం పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ వెంకన్నగౌడ్ కథనం ప్రకారం... భువనగిరి మండలం బొల్లేపల్లి గ్రామానికి చెందిన కునుసోత్ కృష్ణ టాటా ఏసీ వాహనంలో అక్రమంగా 5 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని భువనగిరికి తరలిస్తుండగా కొండపురం గ్రామ శివారులో పోలీసులు పట్టుకున్నారు. వాహనాన్ని స్వాధీనం చేసుకొని సీజ్ చేశామని పోలీసులు చెప్పారు.

చోరీలకు పాల్పడుతున్న ఇద్దరికి రిమాండ్

నార్కట్‌పల్లి, జూన్ 21 : జల్సాలకు అలవాటు పడి మద్యం మత్తులో చోరీలు చేస్తున్న ఇద్దరు నిందితులను నార్కట్‌పల్లి పోలీసులు శనివారం పట్టుకున్నారు. ఎస్ఐ క్రాంతికుమార్ కథనం ప్రకారం... నల్లగొండ మండలం శేషమ్మగూడెం గ్రామానికి చెందిన గాదరి సూర్య, చెర్వుగట్టుకు చెందిన కాసర్ల శివ కుమార్ నార్కట్‌పల్లిలో విలాసంగా బైక్‌పై తిరుగుతుండడంతో పోలీసులు అనుమానం వచ్చి తనిఖీ చేయగా గాదరి సూర్య చెర్వుగట్టులో ద్విచక్ర వాహనాన్ని చోరీ చేసినట్లు తెలిపారు. చెర్వుగట్టుకు చెందిన కాసర్ల శివ కుమార్, దొడ్డి ప్రసాద్ ఇంటిలో కుట్టు మిషన్ల చోరీకి పాల్పుతున్నట్లు తెలిపారు. విచారణ చేసి ఒక ద్విచక్ర వాహనం, కుట్టు మిషన్‌తో పాటు రూ.5 వేల నగదు స్వాధీనం చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

పదిలో మండల టాపర్‌గా 'ఆల్ఫా' విద్యార్థి

త్రిపురారం, జూన్ 21: మండల కేంద్రంలోని ఆల్ఫా హైస్కూల్ విద్యార్థి రాగం శంకర్ పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచారు. పదో తరగతి పరీక్షా ఫలితాల్లో గతంలో 547 మార్కులు రాగా రీకౌంట్ పెట్టుకోవడంతో 561 మార్కులు వచ్చాయని, పేద బీసీ కుటుంబంలో పుట్టి పట్టుదలతో విద్యనభ్యసించిన శంకర్‌ను ప్రిన్సిపాల్ ఎండీ సలీంతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఉపాధ్యాయులు, కుటుంబసభ్యులు శంకర్‌కు అభినందించారు.

విధుల్లో చేరిన సీడీపీవో తూముల నిర్మల

సీడీపీవోను సన్మానిస్తున్న సూపర్‌వైజర్లు

నీలగిరి, జూన్ 21 : నల్లగొండ సీడీపీవో తూముల నిర్మల శనివారం విధుల్లో చేరారు. ఫిబ్రవరి నెలలో సెలవుల్లోకి వెళ్లడంతో ఆమె స్థానంలో ఇన్నాళ్లు ఇన్‌చార్జి సీడీపీవోగా హరిత బాధ్యతలు నిర్వహించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం నిర్మల మాట్లాడుతూ చిన్నారులందరికీ పౌష్టికాహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఆమెను సిబ్బంది శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి సీడీపీవో హరిత సూపర్‌వైజర్లు పార్వతి, జయమ్మ, మల్లేశ్వరి, లక్ష్మమ్మ సరస్వతి, వినోదకుమారి, మంజుల, పద్మ, శ్రీలత, సీనియర్ అసిస్టెంట్ షాహెదాబేగం ఉన్నారు.

23, 24న సీపీఎం రాజకీయ శిక్షణ తరగతులు

మిర్యాలగూడటౌన్, జూన్ 21 : ఈ నెల 23, 24 తేదీల్లో మిర్యాలగూడ మండలంలోని యాదగిరిపల్లి ఎస్ఎన్‌డీ ఫంక్షన్ హాల్‌లో సీపీఎం నియోజకవర్గస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేశ్ తెలిపారు. శనివారం సీపీఎం కార్యాలయంలో నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేఖ విధానాలను కార్యకర్తలకు వివరించి చైతన్యం తీసుకురావాలని తెలిపారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం బలమైన ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి రవినాయక్, వన్‌టౌన్, టూటౌన్ కార్యదర్శులు మల్లు గౌతమ్‌రెడ్డి, భవాండ్ల పాండు, పాపిరెడ్డి, ఉన్నం వెంకటేశ్వర్లు, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల పరీక్షలో అభ్యర్థుల మార్కులను బహిర్గతం చేయాలి

మిర్యాలగూడ, జూన్ 21 : గత నెల 18న జరిగిన చౌకధరల డీలర్ల పరీక్షలో అభ్యర్థులకు ఎన్ని మార్కులు వచ్చాయో బహిర్గతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగగౌడ్ కోరారు. శనివారం ఆయన సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. మిర్యాలగూడ డివిజన్ పరిధిలో తెలంగాణ ప్రజా పంపిణీ వ్యవస్థ కింద మే 18న 30 గ్రామాలకు సంబంధించిన ప్రభుత్వ చౌకధరల దుకాణాల డీలర్ల ఖాళీల భర్తీకి పరీక్షలు రాశారని, ఇందులో ఉత్తీర్ణులైన వారికి మెరిట్ లిస్ట్ ఆధారంగా ఐదుగురిని ఇంటర్వ్యూకు సెలక్ట్ చేశారని, మార్కుల లిస్టును బహిర్గం చేయకపోవడంతో మిగతా అభ్యర్థులు అపోహ పడుతున్నారని చెప్పారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పరీక్ష రాసిన అభ్యర్థులందరి మార్కులను బహిర్గతం చేయాలని కోరారు. బంటు వెంకటేశ్వర్లు, సింగం నరేశ్, దొనేటి శేఖర్ పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలల్లో 5 సంవత్సరాలు నిండిన పిల్లలనే చేర్పించుకోవాలి

చిట్యాల, జూన్ 21 : ప్రైవేటు పాఠశాలల్లో ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలనే చేర్పించుకునేలా జీఓ తేవాలని కోరుతూ ఎంఈవో సైదానాయక్‌కు మండలానికి చెందిన అంగన్‌వాడీ టీచర్లు శనివారం వినతిపత్రం అందజేశారు. గ్రామాల్లో పీఎం శ్రీ పాఠశాలల ప్రారంభమౌతున్న నేపథ్యంలో ఆ పాఠశాలల్లో 26 నెలలు నిండిన పిల్లలను చేర్పిస్తున్నారని, ప్రైవేటు పాఠశాలల్లో 36 నెలలు నిండిన పిల్లలను చేర్పిస్తున్నారని, దీంతో అంగన్‌వాడీ కేంద్రాలు మూతపడే అవకాశం ఉందని చెప్పారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

రామగిరి, జూన్ 21: నల్లగొండలోని నాగార్జున ప్రభుత్వ కళాశాల(ఎన్జీ)లో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం, మాదకద్రవ్యాల నిర్మూలన పై కార్యక్రమాలు చేశారు. విద్యార్థులకు యోగ విశిష్టత, మాదద్రవ్యాలతో వచ్చే నష్టలను తెలిపి స్ఫూర్తినింపారు. అనంతరం మాదక ద్రవ్యాల నిర్మూల పోస్టర్లు ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉపేందర్, డీఎస్పీ భిక్షపతి, అధ్యాపకలు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.

హాలియాలో జయశంకర్‌కు నివాళి

హాలియా, జూన్ 21 : ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయసాధన బీఆర్ఎస్‌తోనే సాధ్యమని అనుముల మండల ఆ పార్టీ అధ్యక్షుడు కురాకుల వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం హాలియాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని నిర్వహించారు. అమరవీరుల స్థూపం వద్ద జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో హాలియా పట్టణ అధ్యక్షుడు వడ్డే సతీష్‌రెడ్డి, దోరేపల్లి వెంకన్న, మాజీ హాలియా మున్సిపల్ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, మాజీ ఎంపీటీసీ ఉర్లగొండ వెంకటయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురబి రాంబాబు, మాజీ వార్డు కౌన్సిలర్ వర్రా వెంకట్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు సైదాచారి, మాజీ సర్పంచ్ యడవల్లి నాగరాజు, చాపల సైదులు, దుర్గారావు, రావులపాటి ఎల్లయ్య, సీకే రమేశ్ రావుల లింగయ్య, రమణయ్య, ఈదయ్య, మల్లికార్జున్, సతీశ్, శేఖర్, శ్రీను తదితరులున్నారు.

సన్న బియ్యం సక్రమంగా పంపిణీ చేయాలి

చందంపేట, జూన్ 21 : ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యంను లబ్ధిదారులకు సక్రమంగా పంపిణీ చేయాలని తహసీల్దార్ శ్రీధర్ బాబు సూచించారు. శనివారం గుంటిపల్లి, పోలేపల్లి గ్రామాల్లోని రేషన్ దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. పంపిణీ చేసిన సన్న బియ్యం, స్టాక్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఆర్ఐ హలీమ్, అనిల్ తదితరులున్నారు.

ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి

రామగిరి, జూన్ 21: ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి అందరూ భాగస్వామ్యం కావాలని వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వందేమాతరం రవీంద్ర సూచించారు. నల్లగొండలోని ప్రభుత్వ ఉపాధ్యాయ విద్యా శిక్షణ కళాశాల(బీఈడీ)లో ప్రిన్సిపాల్ మల్యాల పాపయ్య ఆధ్వర్యంలో శనివారం విద్యా సదస్సు నిర్వహించారు. 'మన ఊరు-మనబడి- ప్రస్తుత ధోరణులు- మన బాధ్యత' అనే అంశంపై ఆయన మాట్లాడారు. కార్యక్రమాల్లో నల్లగొండ డైట్ ప్రిన్సిపాల్ నర్సింహ, టీఎస్‌జీహెచ్‌ఎంఏ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులు సర్దార్, గిరిధర్‌గౌడ్, డీసీఈబీ కార్యదర్శి కొమ్ము శ్రీనివాస్, విశ్రాంత జీహెచ్‌ఎం నిర్మల, ప్రభుత్వ బీఈడీ కళాశాల సూపరింటెండెంట్ రాఘవేందర్, అధ్యాపకులు సైదులు, సత్యనారాయణ, రవీందర్, మంజుల, పాతిమా, రఫీ తదితరులు పాల్గొన్నారు.